క్లుప్తంగా

యాదవ గర్జన సభను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ఆగస్టు 8న హైద రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించ నున్న యాదవ గర్జన సభ పోస్టర్‌ను పట్టణం లోని యాదవ సంఘం భవనంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆ సంఘం నాయకులు, కేతేపల్లి మాజీ జెడ్పీటీసీ జటంగి వెంకటనర్సయ్య మాట్లాడుతూ ఈ సభకు భారీగా యాదవ సోదరులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చిమట శ్రీనివాస్, చేగొండి మురళి యాదవ్, జ్వాలా వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, రవి, ఎర్రయ్య, లింగయ్య, శ్రీనివాస్, పి.శ్రీనివాస్, జానయ్య, జనార్దన్, శ్రీను, వెం కట్ తదితరులున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్ కృష్ణయ్య

మిర్యాలగూడ టౌన్ : బీసీల హక్కుల సాధ నకు ఆగస్టు 4న ఢిల్లీలో జంతర్‌మంతర్‌వద్ద నిర్వహించే ధర్నా ప్రచార పోస్టర్‌ను హైద రాబాద్‌లో ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్య క్షుడు మాదగోని మహేశ్ మాట్లాడుతూ ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అంజి, రాము, శంకర్, శివ, నరేందర్, శ్రీనివాస్, కృష్ణ తదితరులున్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం కోసం క్రైస్తవు లు దరఖాస్తులు చేసుకోవాలని మిర్యాలగూడ పాస్టర్స్ ఫెలోషిఫ్ ఉపాధ్యక్షులు బండారు అనిల్‌కుమార్ కోరారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పొ రేషన్ ద్వారా ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని, అందుకోసం ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 31వ తేదీ నుంచి ఆగస్టు 14వ తేది వరకు ఆన్ లైన్ పోర్టల్స్‌లో నమోదు చేసుకోవాలని, క్రైస్త వులు కుల ధృవీకరణ పత్రం బిసి(సి) సర్టిఫికేట్ కానీ బాప్తిసం సర్టిఫికేట్ తీసుకుని ప్రతి క్రైస్తవుడు అర్హులైన వారు దరఖాస్తు చేసు కునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని క్రిస్టియన్ మైనార్టీ వారు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

యువతకు క్రీడాదుస్తుల పంపిణీ



క్రీడాదుస్తులతో యువకులు

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో తమ తండ్రి మరెడ్డి జగాల్‌రెడ్డి జ్ఞాప కార్థం వారి కుమారులు మరెడ్డి సంతోష్‌రెడ్డి, మరెడ్డి ప్రశాంత్‌రెడ్డిలు ఆదివారం గ్రామానికి చెందిన యువకులకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువ జన సంఘం నాయకులు మారపాక అంబే డ్కర్, బి.దశరథ, పి. రవీందర్, పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

మిర్యాలగూడ అర్బన్ : ఎలాంటి నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తిని ఆపిన పోలీసులపై దుర్భాషలాడుతూ వారి విధులకు ఆటంకం కలిగించడంతో అతడిపై కేసు నమోదు చేశారు. ఈ ఘటన మిర్యాల గూడ పట్టణంలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వన్‌టౌన్ సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 27న పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో రాజీవ్‌చౌక్ నుంచి వస్తున్న దామరచర్లకు చెందిన మోదాల శ్రీనివాస్‌యాదవ్ తన ద్విచక్ర వాహనానికి ఎలాంటి నంబర్ ప్లేట్ లేకుండా వస్తుండటం తో వాహనాన్ని పోలీసులు నిలిపివేశారు. ద్విచక్ర వాహనానికి ముందు కానీ వెనక కానీ ఎలాంటి నంబర్ లేకపోవడంతో వాహన పత్రాలు చూపాలని పోలీసులు అడిగారు. దీంతో అక్కడ విధుల్లో ఉన్న ఎస్ఐ శివతేజను తన ఇష్టానుసారం తిడుతూ, దుర్భాష లాడుతూ వారి విధులకు ఆటంకం కలిగిం చాడు. దీంతో అతడి వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి అతడిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

స్వచ్ఛసర్వేక్షణ్ పోటీలకు 'సై'

- మున్సిపాలిటీలో ప్రారంభమైన ప్రజాభిప్రాయ సేకరణ
- ఆగస్టులో కేంద్ర బృందాల తనిఖీ

మిర్యాలగూడ టౌన్ : కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్‌ల ఆధ్వర్యంలో 'స్వచ్ఛ సర్వే క్షణ్'లో భాగంగా మున్సిపాలిటీలకు పోటీలను నిర్వహించి దేశ వ్యాప్తంగా ర్యాంకులను ప్రకటి స్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు స్వచ్ఛ సర్వే క్షణ్‌లో ర్యాంకును సాధించేందుకు మిర్యాలగూడ మున్సిపాలిటీ పోటీకి సై అంటుంది. కేంద్రం ప్రతి సంవత్సరం ఒక్కొక్క అంశంపై అభిప్రాయ సేకరణ చేపట్టి ర్యాంకులను ప్రకటిస్తుంది. అందులో భాగం గానే ఈ సంవత్సరం 'చెత్త సంపద' తో ముందుకు వచ్చింది. ఇప్పటికే మున్సిపాలిటీలో త్రిబుల్‌ఆర్, 'స్వచ్ఛత ఉత్సవ్' పేరుతో అవగాహన కార్యక్రమా లను కూడా నిర్వహిస్తున్నారు.

ఈ సారి అంశాలు ఇవే..

ఈ సారి స్వచ్ఛ సర్వేక్షన్‌లో మూడు అంశాలు ప్రధా నంగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ పోటీలో పారిశుధ్య పనులకు అధిక మార్కులను ప్రకటించింది. అయితే ఈ పలు అంశాలను పరిగణంలోకి తీసుకొని 9500 మార్కులుగా విభజించారు. ప్రధానంగా చెత్త సేకర ణ, ఇంట్లోని వ్యర్థాలు(తడి,పొడి) వేరు చేయడం, కాల్వ లేదా నల్లాల కనిపించే విధంగా శుభ్రం,



ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది

రీడ్యూస్, రీయూజ్, రీసైకిలింగ్(ఆర్‌ఆర్‌ఆర్), కమ్యూనిటీ పబ్లిక్ టాయిలెట్లు, కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లు శుభ్రంగా ఉంటున్నాయా, డిజిటల్ మ్యాప్‌లో కమ్యూనిటీ టాయిలెట్లు, పరిశుభ్రత ఏ విధంగా ఉంది. చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దడం తో పాటు మరుగుదొడ్ల నిర్వహణ, మురుగునీటి శుద్ధితో పాటు మరో 36 అంశాలను గుర్తించాల్సి ఉంటుంది.

ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఈ నెల 5వ తేదీ నుం చి మున్సిపాలిటీలో 48 వార్డుల్లో ప్రజాభిప్రాయ సేకరణను ప్రారంభించారు. వీటిలో ఇంటి నుంచి ప్రతి రోజు చెత్త సేకరణ, తడి, పొడి చెత్తను వేరు చేయడం, డ్రెయినేజీ, నాలాలు శుభ్రం చేయడం వంటివితో పాటు త్రిబుల్‌ఆర్‌పై అవగాహన ఏర్పాటు చేసి, మరుగుదొడ్లు ఏ విధంగా ఉన్నాయో డిజిటల్ మ్యాప్‌లో వివిధ అంశాలను పొందుపరు స్తున్నారు. ప్రజాభిప్రాయం 2170, సర్టిఫికెట్ల జారీకి 2500, సేవ స్థాయి పురోగతికి 4830 మార్కులు వేయనున్నారు.

క్షేత్ర స్థాయిలో తనిఖీ

మున్సిపాలిటీలో ఆగస్టులో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు చెందిన థర్డ్‌పార్టీ క్షేత్ర బృందాలు తనిఖీలను చేయనున్నారు. ఆగస్టులో పట్టణానికి వచ్చి ఎప్పుడైనా తనిఖీలు నిర్వహించి అప్పటిక ప్పుడు ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసే అవ కాశం ఉంది.

ప్రథమ స్థానంలో ఉంటాం



స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో జాతీయ స్థాయిలో ఈ సారి మెరుగైన ర్యాం కును సాధించి ప్రథమ స్థానంలోకి వచ్చేందుకు కృషి చేస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశా లను పూర్తిస్థాయిలో పాటించి ఒక వైపు అవ గాహన, మరోవైపు ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నాం. ఆగస్టులో ఎప్పుడైనా కేంద్ర బృందం తనిఖీ చేయొచ్చు.

– పూర్ణచందర్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథ కాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. ఆదివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట, నేరేడుగొమ్ము మండ లాలకు చెందిన 61మంది లబ్ధిదారులకు మం జూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ పెద్ద పీట వేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభు త్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కల్యా ణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం రూ.1లక్ష ఆర్థిక సాయంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నేనావత్ బుజ్జిలచ్చిరాం, దొండేటి మల్లారెడ్డి, ముత్యాల సర్వయ్య, బాలయ్య, శ్రీనివాస్‌గౌడ్, గోవింద్, అనంతగిరి, లక్ష్మణ్‌నాయక్, వెంకటయ్య, లోక్యానాయక్ పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

త్యాగానికి ప్రతీక మొహర్రం

కొండమల్లేపల్లి : మొహర్రం పండుగ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమా వత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండ లంలోని గుమ్మడవెల్లిలో మొహర్రం పండుగలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లింల ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమావత్ దస్రూనాయక్, సర్పంచ్ గుండెబోయిన లింగంయా దవ్, రాజలింగం, లాలయ్య, బోడ యాదయ్య, రాము, నర్సింహా, మల్లయ్య, జహంగీర్, రాజు, కృ ష్ణ, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

రామిరెడ్డి ఆశయాలను సాధించాలి



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గట్టికొప్పుల రామిరెడ్డి ఆశయా లను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రం గారెడ్డి అన్నారు. మండలంలోని తడకమళ్ల గ్రామం లో రామిరెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ సభలో ఆయన మాట్లా డారు. పేదల కోసం రామిరెడ్డి అనేక పోరాటాలు చేశారని, 30ఏళ్ల పాటు సర్పంచ్‌గా సీపీఎం డివిజన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి అనేక సమస్యలు పరిష్కరించాడని కొనియాడారు. తెలం గాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషిం చారని, పార్టీ నిర్మాణం కోసం ఎంతో కృషి చేశార న్నారు. ఆయన నాయకత్వంలో అనేక మంది నాయకులు తయారయ్యారని, చిన్న తనం నుంచే వీర తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక సాహ సాలు చేసి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి భార్య వరమ్మ, సీపీఎం నాయకులు డబ్బికార్ మల్లే ష్, మల్లు గౌతంరెడ్డి, ముడావత్ రవినాయక్, వీరేప ల్లి వెంకటేశ్వర్లు, చౌగాని సీతారాములు, మంగారెడ్డి, సైదమ్మ పాల్గొన్నారు.

ఆపన్నులను ఆదుకోవడమే బుసిరెడ్డి ఫౌండేషన్ లక్ష్యం

పెద్దవూర : ఆర్థికంగా వెనకబడిన ఆపన్నులను ఆదు కోవడమే బుసిరెడ్డి ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండే షన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గర్నెకుంట, వెల్మగూడెం, బసిరెడ్డిపల్లి, కొత్తలూరు, తమ్మడపల్లి, చిన్నగూడెం, పెద్దగూడెం, కుంకుడుచెట్టుతండా, తుంగతూర్తి, కొత్తగూడెం, బోనూతల, బెట్టెలతండా, ఊరబావి తండా, నీమానాయక్‌తండా తదితర 24 గ్రామాల్లో 55 మందికి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున నిరు పేద కుటుంబాలకు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ మామిడి, జామ వంటి పండ్ల మొక్కలను సుమారు 5వేలకు పైగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు నడ్డి లింగయ్య, నరాల కొండయ్య, రావుల శ్రీను, రమ ణారెడ్డి, కూన్‌రెడ్డి మల్లారెడ్డి, జనార్దన్‌రెడ్డి, నాయకు లు మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, విక్రంరెడ్డి, జలీల్‌పాషా, ఎల్లయ్య, నాగేండ్ల కృష్ణారెడ్డి, ఉదయ్, రవీందర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



పెద్దవూర : వెల్మగూడెంలో నిరుపేదలకు ఆర్థిక సాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

హాలియా : మండలంలోని కొసలమర్రి, ముక్కా మల, అన్నారం గ్రామాలలోని తొమ్మిదిమంది నిరు పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు గౌనె నరేం దర్‌రావు, సత్యనారాయణరెడ్డి, ప్రసాద్, సుంకిరెడ్డి సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, మేరెడ్డి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.1.13లక్షల ఆర్థిక సాయం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన ఉప్పల సత్య నారాయణశర్మ(పురోహితులు) కుమారుడు ఉప్పల వరుణ్‌కుమార్ శర్మ క్యాన్సర్‌తో ఇటీవల మృతి చెం దాడు. దీంతో తడకమళ్ల ఉద్యోగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో దాతల నుంచి సేకరించిన రూ. లక్షా 13వేల 555లను మృతుడి కటుంబ సభ్యులకు ఆదివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అందజేశారు. ముందుగా వరుణ్‌కుమార్‌కు నిర్వహించిన సంతాప సభ నిర్వహించారు. వరు ణ్‌కుమార్‌శర్మ స్నేహితులు, క్లాస్‌మెంట్లు, దాతలు ముందుకు వచ్చి సాయం చేయడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల ఐక్య వేదిక, స్థానికులు రాచూరి జానకిరామయ్య, జూలూరి పుండరీచారి, బొమ్మగాని రాంబాబు, కొన్ని గోపయ్య, చల్లబోట్ల నారాయణరెడ్డి, బత్తుల లింగారెడ్డి, అల్లుబెల్లి బుచ్చిరెడ్డి, ఖలీం తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

బాధిత కుటుంబానికి అండగా..

చింతపల్లి : మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామా నికి చెందిన చెట్టిపల్లి మల్లయ్య గత పది రోజుల క్రితం మృతి చెందగా అతడి భార్య చెట్టిపల్లి వెంక టమ్మకు, ఇదే గ్రామానికి చెందిన ఇంద్రపల్లి మల్ల య్య ఐదు రోజుల క్రితం మృతి చెందడంతో కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూ షణం ఇరువురి కుటుంబాలకు ఆదివారం రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్య క్షులు బండ్ల నగేశ్, మహేశ్‌గౌడ్, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్దిరాములు, దశరథ, రాజు, కృ ష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సోయం బాపురావు దిష్టిబొమ్మ దహనం

హాలియా : గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొల గించాలంటూ ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపు రావు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రె స్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ గిరిజన నాయకులు ఆదివారం హాలియా ప్రధాన సెంటర్‌లో బాపురావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయ కులు ధనావత్ భాస్కర్‌నాయక్, సపావత్ పాండు నాయక్, నాగేందర్, సర్దార్, హరి, బాలు, బద్రి, పాండు, లక్ష్మణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని అనుచితంగా వ్యాఖ్యలు చేసిన ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపు రావు పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఆలిండియా బంజారా సంఘం మండల అధ్యక్షుడు బీలునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎర్రచెరువుతండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బాపురావుపై పీడీ యాక్టు, దేశద్రో హం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాల న్నారు. ఇప్పటికైనా ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని గిరిజనులకు బహిరంగ క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హనుమా నాయక్, హరి, బీల, శ్రీను ఉన్నారు.



హాలియాలో బాపురావు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు

బధిరుల పాఠశాలలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రం లోని సోలిడార్ బధిరుల పాఠశాలలో వందమంది విద్యార్థులకు దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘంటమనేని బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిత్ర క్లబ్ దేవరకొండ అధ్యక్షు లు అంకం చంద్రమౌళి, కార్యదర్శి కూరెళ్ల కృష్ణచారి, మాకం మహేశ్, యేల యాదయ్య, చేరిపల్లి విజయ లక్ష్మి, గాజుల రాజేశ్, మాదిరెడ్డి సంధ్యారెడ్డి, వెంక టేశ్వర్లు, మోర అశోక్, చేరిపల్లి బాలరాజు, వనం శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

అడవిదేవులపల్లి : పంచాయతీ కార్మికుల న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం 24వ రోజుకు చేరుకుంది. ఈ కార్య క్రమంలో నాయకు లు కుర్ర సక్రు, కలకొండ సుశీల, ధనావత్ కస్వర్ లాల్, బంగారమ్మ, యల్లాచారి, సైదులు, కోట విజయ, వేముల వాసు, సైదయ్య పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారంతో 25వ రోజుకు చేరుకుంది. ఈ సంద ర్భంగా రాష్ట్ర జేఏసీ నాయకుడు యజ్ఞ నారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కోట్ల సతీష్, అందుగుల ప్రవీణ్, గుం డాల వెంకటయ్య, పొట్ట లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెద్దవూర : గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి రూ.10లక్షల ప్రమాద బీమా అమ లు చేయాలని కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.మంగారెడ్డి, ఊరె ప్రభాక ర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయ మైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు



గుర్రంపోడు : గడ్డి నోట్లో పెట్టుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు

జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, శ్రీనివాస్, వేణు, వెంకటయ్య, శంకర్, లాలు, యేసు, రమణ, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె లో భాగంగా ఆదివారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు వరి గడ్డి నోట్లో పెట్టుకుని నిరసన తెలిపారు. ప్రభుత్వం సమ్మెపై మొండివైఖరి అవలంభించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల పార్టీ అధ్య క్షుడు వనమాల కామేశ్వర్, నీలం అంజనేయులు, పోలెపల్లి వెంకటయ్య, సుధాకర్, రేపాక యాదమ్మ, కోటేష్, శ్రీను, నరేష్ పాల్గొన్నారు.



నిడమనూరులో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

మోకాళ్లపై నిలబడి నిరసన

నిడమనూరు : మండల కేంద్రంలో గ్రామ పం చాయతీ కార్మికులు ఆదివారం మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. 25రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవ రిస్తుందని, డిమాండ్ల పరిష్కారానికి ప్రయత్నం చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బొమ్ము కోటేశ్వరరావు, సత్యనారాయణ, రాము లు, అర్వ పుల్లయ్య, విజయ్, లింగయ్య, కృష్ణ, శం కర్, శేఖర్, క్రాంతి, నరసయ్య, భాగ్యమ్మ, వెంక టమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని నాయకునితండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మేరావత్ మంగ్లానాయక్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కుడు కుందూరు జైవీర్‌రెడ్డి, ఎంపీపీ ఆంగోతు భగ వాన్‌నాయక్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పానగోతు రవికుమార్ తండాలోని ఆయన నివాసా నికి మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కా రాల నిమిత్తం ఆ కుటుంబానికి జైవీర్‌రెడ్డి రూ.10వే లు, ఎంపీపీ భగవాన్‌నాయక్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకు లు మేరావత్ మునినాయక్, బిచ్చాలు, కొండా, శౌరీ, హచ్చు, కొండలు, లాలూ, నాగేందర్, రామా రావు తదితరులు పాల్గొన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జైవీర్‌రెడ్డి

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

గుర్రంపోడు : మండలంలోని పోచంపల్లి గ్రామా నికి చెందిన బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్య క్షుడు బొంగరాల శ్రీను దుండగుల దాడిలో గాయ పడి హైదరాబాద్‌లో ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నాడు. ఈవిషయం తెలుసుకున్న ఆదివారం ఎమ్మెల్యే నోముల భగత్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శిం చారు. నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చూస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.



బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భగత్

లక్ష్మారెడ్డికి నివాళి



అంత్యక్రియల్లో పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి

వేములపల్లి : మండల కేంద్రానికి చెందిన చల్లబొట్ల లక్ష్మారెడ్డి(68) శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి లక్ష్మారెడ్డి మృతదేహాన్ని సంద ర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట సీపీఎం మండల కార్య దర్శి శిధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గోవర్ధని, చైతన్య, మల్లేష్, శ్రీనివాస్, రాంరెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి

వేములపల్లి : మణిపూర్ రాష్ట్రంలో చోటు చేసుకుం టున్న హింసను అరికట్టి శాంతియుత వాతావ రణం నెలకొల్పాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సెంటి నరి బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మణిపూర్‌లో హింస చోటు చేసుకుంటున్న ప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదని ఆరోపిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపా ర్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పుట్టల భాస్కర్, పాల్, పుట్టల అనిల్, దినేష్, ఇమ్మానియేల్, సాల్మన్‌రాజు, జోస ఫ్‌డేనియల్, విజయ్, ప్రేమ్‌కుమార్, కోటేష్, సరిత,కవిత, రవి, నిర్మల, శైలజ తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపాలిటీ సాధారణ సమావేశం సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వ హించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కేవీ.రమ ణాచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి పాలకవర్గ సభ్యులు సకాలం లో హాజరు కావాలని కోరారు.

ఘనంగా తీజ్ పండుగ



తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజన మహిళలు

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని జంకుతం డా గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం తీజ్ పండుగను గిరిజనులు ఘనంగా నిర్వహించారు. గిరిజన మహిళలు శీతల దేవత అయిన ఏడుగురు దేవతలకు ప్రత్యేకంగా తయారు చేసి మొలకలను సమర్పించారు. వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని దేవతలను వేడుకున్నారు. తీజు పండుగను జరుపుకోవడం గిరిజనుల ఆచారంగా వస్తుంది. ఈ సందర్భంగా గిరిజన మహిళలు వారి వేషధారణలో వేసి నృత్యాలు అం అందరిని అలరించాయి.

విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత

నాగార్జునసాగర్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ విద్యనభ్యసించిన విద్యార్థి మేరావత్ బాలచందర్‌కు ఖరగ్‌పూర్ ఐఐటీలో సీటు సాధించాడు. పేదకుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో ఖర్చులకుగాను పూర్వ విద్యార్థులైన రిటైర్డ్ డీఐజీ జి.జె.మురళి, బీసీ సం క్షేమ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గం కార్యదర్శి రాందాసు, సీఈట్రాన్స్‌కో బత్తుల రామయ్య, జి.పురుషోత్తం, ఈఈ కృష్ణకుమార్, ఇస్మాయిల్, యాదగిరి లు రూ.10వేల నగదు అం దజేశారు. ఈ నగదు వారి స్నేహితుడు బండారు ప్రతాప్ రిటైర్డ్ ఈఈ వర్ధంతి సందర్భంగా అందజే సినట్లు వారు పేర్కొన్నారు. అలాగే అలాగే ప్రతాప్ భార్య భర్త జ్ఞాపకా ర్థం రూ.5వేలు అంద జేసింది. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ పాండరయ్యను, విద్యార్థి బాలచంద ర్‌ను శాలువాతో సత్కరించారు. అధ్యాపకులు వెంకటయ్య, ఉపేంద్రాచారి, శ్రీదేవి,అనసూయ, మానస, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌హెచ్‌సీ ఫౌండేషన్ చేయూత

మిర్యాలగూడ టౌన్ : దామరచర్ల మండలం బెట్టె తండాకు చెందిన లావూరి బాలాజీ ఐఐటీ, జెఈఈ మెయిన్స్‌లో 689వ ర్యాంకు సాధించి జమ్మూ కాశ్మీర్ ఐఐటీలో సీటు సాధించాడు. అయితే అక్కడ ఫీజులు కట్టుకునే స్తోమత లేకపోవడంతో బెంగళూరుకు చెందిన నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ (ఎస్‌ఎఫ్‌హెచ్‌సీ) వ్యవస్థాపకులు, టెలికాం ఇంజనీర్ మోహన్ తన మిత్రుల ద్వారా సేకరించిన రూ.22వేల నగదును లావూరి బాలాజీకి గూగుల్ పేలో పంపించాడు. దాతలు బెంగుళూరు టెలికాం ఇంజనీర్ పూవిలి, సివిల్ సర్వెంట్ శశికాంత్, ఎస్ఐ నరేష్, సీనియర్ సైంటి స్టులు కృష్ణ, జగన్‌నాయక్‌లతో పాటు స్రవంతి, సం జయ్‌నాయక్, మోహన్, భరత్‌కుమార్, జయకృ ష్ణ, వరుణేశ్వర్, రమేష్, శివాజీ, ప్రసాద్, రజిత, ప్రమోద్‌కుమార్, చంద్ర, మౌనిక, అశోక్, సం తోష్‌లు సహకరించినందుకు మోహన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్-2 పరీక్ష తేదీ మార్చాలని ఎమ్మెల్యేకు వినతి

నల్లగొండ : గ్రూప్-2 పరీక్ష తేదీ మార్చాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి ఆయన నివాసంలో గ్రూప్-2 అభ్యర్థులు వినతిప త్రం అందజేశారు. గ్రూప్-2 పరీక్ష, జేఎల్ పరీక్షల మధ్య తగినంత వ్యవధి లేనందున జేఎల్ పరీక్ష తర్వాత గ్రూప్ 2 పరీక్ష నిర్వహించాలని కోరారు. ఆగస్టు నెలలో ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున అన్ని పరీక్షలు రాసుకునేందుకు అభ్యర్థులకు తగినంత సమయాన్ని కల్పిస్తూ గ్రూప్-2 పరీక్ష తేదీని రీ షెడ్యూల్ చేయాలని కోరారు.